


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

సోమవారం, సెప్టెంబర్ 4 2023 పేజీలు


### వర్ధన్నపేట గడ్డపై

## వెలగనున్న పరం'జ్యోతి'

-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో మొదటి వరుసలో డా జన్ను పరంజ్యోతి

-కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం





**పర్వతగిరి,(వర్ధన్నపేట), సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** ఓరుగల్లు దళిత బిడ్డ డా జన్ను పరంజ్యోతి స్థానిక ప్రాంతంపై, సంస్కృతీ, సంప్రదాయాలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి తాను నెలకొల్పిన విద్యాసంస్థల ద్వారా లక్షలాది మంది విద్యార్థులను ప్రత్యక్షంగా, పరోక్షంగాను తీర్చిదిద్దిన విద్యావేత్త. జాతీయ అంతర్జాతీయ స్థాయి వేదికలపై స్ఫూర్తి దాయకమైన ఉపన్యాసాలతో యువతను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, విద్యావేత్తలను కార్యసాధకులుగా దిశానిర్దేశనం చేసిన మార్గదర్శకులుగా వీరు సుపరిచితులు. విద్యావేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, అణగారిన వర్గాల పక్షపాతిగా జనమెరిగిన వ్యక్తి పరంజ్యోతి. తెలంగాణ ప్రత్యేక -మిగతా 2లో

### గతపాలకులు నియోజకవర్గాన్ని

## అభివృద్ధికి నోచుకోకుండా చేశారు

- మైనారిటీలకు ఓట్లుగా వాడుకున్నారు తప్ప వారి అభివృద్ధికి సహకరించలేదు
- మైనారిటీల అభివృద్ధికి కేసీఆర్ సర్కారు కృషి.
- పార్టీలో చేరిన ప్రతిఒక్కరినీ కాపాడుకుంటా అండగా ఉంటా
- మైనారిటీలంతా బిఆర్ఎస్ వైపు
- అభివృద్ధి చేసి చూపిస్తున్నాం ఆదరించండి
- కేసీఆర్ ప్రభుత్వ హ్యాట్రిక్ విజయానికి తోడ్పాటును అందించి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





**వరంగల్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** తూర్పు నియోజకవర్గంలోని 41 వ డివిజన్ బక్షి మహిళ, కాశికుంటా, ఉర్సు జాగీర్ ప్రాంతానికి చెందిన సుమారు 150 మంది శనివారం అర్ధరాత్రి కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారందరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ -మిగతా 2లో

## బట్టలూడదీసిన రాజ(కీ) (కయ్యం)

-అర్ధనగ్న ప్రదర్శనలతో మరింత దిగజారిన టికెట్ ప్రయత్నం

-విలువలు దాటుతున్న జనగామ రాజకీయం

-సొంత పార్టీలోనే జనగామ ఎమ్మెల్యేకు ప్రత్యర్థులు

-కెసిఆర్ కంట పడిందంటున్న అర్ధనగ్న ప్రదర్శన





**జనగామ సెప్టెంబర్ 3 మనం ప్రతినిధి:** మొన్నటి వరకు ఆయన చెప్పిందే వేదం కానీ ఒక్కసారిగా ఏమయిందో ఏమో 9 సంవత్సరాలుగా ఆయన వెంట తిరిగిన సొంత పార్టీ నాయకులే ప్లేట్ పిరాయించి ఒకవైపు పోచంపల్లి మరోవైపు పల్లా రాజేశ్వర్ రెడ్డిల నాయకత్వానికి స్వాగతం పలికేందుకు సిద్ధం కావడంతో జనగామ రాజకీయం బట్టలూడదీసే వరకు వచ్చింది ఈ తతంగం అంతా ఇంటలిజెంట్స్ వర్గాలు బిగ్బాస్ వరకు చేర్చారని ఆ నోట ఈ నోట నానుతుంది . గత తొమ్మిది సంవత్సరాలుగా జనగామలో జరుగుతున్న కుటిల రాజకీయాలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అనుచరులు తోపాటు ఇంటలిజెన్స్ వర్గాలు పిన్ టూ పిన్ బిగ్ బాస్ వరకు చేరవేయడంతోనే ముత్తిరెడ్డి సీటుకు ఎసరుపడిందని అనుకుంటున్నారు. 9 సంవత్సరాలుగా కెసిఆర్ నాయకత్వంలో పనిచేస్తూ ఒక్క కుటుంబంలో ఉన్న నాయకులు ఓట్ల పండుగ దగ్గర పడుతున్న తరుణంలో ఎన్నో మలుపులు తిరుగుతున్నాయి . సంత పార్టీలో ఉన్న నాయకులే ఒకరిపై ఒకరు దూషణలు కేసులు పెట్టుకోవడంతో జనగామ రాజకీయం బట్టలూడదీసే వరకు వచ్చింది . ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కు ద్వారా ఎన్నిక కాబడిన రాజకీయ నాయకులే విలువలు లేకుండా ప్రవర్తిస్తే ప్రజలను కోపాడేదెలా అనుకుంటూ ముక్కున వేలేసుకుంటున్నారు . దీంతో జనగామ రాజకీయాలు మరింత దిగజారుతున్నాయని చెవులు కొరుకుంటున్నారు . సెప్టెంబర్ రెండున జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఫ్లకార్డు పట్టుకుని పల్లా దళిత ద్రోహి అంటూ అర్ధ నగ్న ప్రదేశం చేసిన గతంగం కెసిఆర్ వద్దకు చేరిందంటూ ఈ విషయం జనగామలో హాట్ టాపిక్ గా నడుస్తుంది . జనగామ శాసనసభ బీఆర్ఎస్ బీఫామ్ పల్లా చేతి లోనా ? పోచంపల్లి చేతిలోనా ? అంటూ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు .

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్





**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ఆదివారం పలు శుభ కార్యాలలో పాల్గొన్నారు. కొత్తవాడలో 23 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ కోడలి శ్రీమంత వేడుకకు, హన్మకొండ వజ్ర గార్డెన్స్ లో జరిగిన వ్యాపారవేత్త భారత అయిలయ్య కుమార్తె సింధూజ అభినవ్ వివాహ వేడుకకు, హాజరై దంపతులను ఆశీర్వదించారు. దేశాయిపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జూలూరి మాధవ్ గౌడ్ నూతన గృహప్రవేశ మహోత్సవానికి, వరంగల్ 18 వ డివిజన్ శాలిని నగర్ లో పోచమ్మ బోనాల పండుగకు బోనమెత్తి అందరితో కలిసి నడిచి దేవాలయానికి హాజరై పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే తోపాటు కార్పొరేటర్లు, వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, దేవాలయ కమిటీ, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కావటి కవిత రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు డివిజన్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** వరంగల్ లక్ష్మీపురం కురాగాయల మార్కెట్ లోగల బొడ్రాయి 13 వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్, బాలిన సురేష్, జెడ్ఆర్సిసి మెంబర్ చింతాకుల సునీల్, డివిజన్ అధ్యక్షులు పోలేపాక యాకుబ్, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, సదానందం, కట్కూరి సుధాకర్, పోలేపాక శరత్, భారత్, రాజేష్, సుకుమార్, కొమ్ము శ్రీధర్, రాజ్ కుమార్, పోలేపాక గోపి ఏనుగుల శరత్, జంగం శ్రీనివాస్, దయాకర్, సారయ్య, ఎల్లయ్య, సంతోష్, సుధాకర్, సుందర్ డివిజన్ ముఖ్య నాయకులు హాజరయ్యారు



## గతపాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేశారు

**మొదటి పేజీ తరువాయి....** బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికీ కాపాడుకొని అండగా ఉంటామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ముందుగా వారి వ్యక్తిగత సమస్యలతో పాటు కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వాటన్నింటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణా రాష్టంలో మైనార్టీలు ఎక్కువగా ఉండే నియోజకవర్గం తూర్పు నియోజకవర్గమని, ఈ నియోజకవర్గంలో అందరం కలిసి మెలిసి ఉంటారని మైనారిటీలకు అన్ని సహాయసహకారాలు అందిస్తూ వెన్నంటి ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. ఈద్గాలు, మసీదులను అభివృద్ధి చేస్తున్నామని, మైనారిటీల సమస్యలను తీర్చడంలో ముందుంటామన్నారు. మైనారిటీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మైనారిటీ రుణం, షాదీ ముబారక్, షాధిఖాణాలు మరెన్నో అభివృద్ధి పనులు ఈ నియోజకవర్గంలో మైనార్టీల కోసం జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. దేశాయిపేట లో 10 కోట్లతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, నాలుగు కోట్ల 70 లక్షలతో షాధికాన, ఈద్గాలు, మసీదు పనులు జరుగుతున్నాయని తెలంగాణ రాకముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఈ నియోజకవర్గ పరిస్థితి ఎట్లా ఉందో ప్రజలకి తెలుసు, ఖిలా వరంగల్లో, గిర్మాజీపేట అషుఖాన తానే కట్టించానని కోటిన్నరతో పోర్టు రోడ్డు ఈద్గా, 83 లక్షలతో ఉర్సు దర్గాను అభివృద్ధి చేయబోతున్నాం మొన్ననే కేటీఆర్ చేతుల మీదుగా అభివృద్ధి పనులు కూడా ప్రారంభించడం జరిగింది, మట్టెవాడ, చింతల్లోని ఈద్గాను అభివృద్ధి చేస్తున్నాం, వేగంగా మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని మండి బజార్ జెండా గద్దెకు తామే నిధులు కేటాయించమని మైనార్టీ బిడ్డలు గొప్పగా చదువుకోవాలని నియోజకవర్గంలో మూడు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. విద్యా వైద్యం బాగుండాలనే దృఢ సంకల్పంతో నియోజకవర్గ మొత్తంలో ఏడు గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని 1250 కోట్లతో 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మన నియోజకవర్గంలో కడుతున్నామని అతి త్వరలో అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, మహమ్మద్ ఫుర్కాన్, సిద్ధం రాజు, పల్లం పద్మ రవి, జీవన్ గౌడ్, కలకోట రమేష్, ఈదుల భిక్షపతి, రామాలయం చైర్మెన్ వలపదాసు కృష్ణ, శాంతి యూత్ అధ్యక్షులు బెనర్జీ, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు రాజు, అఖిల్, మాద్భుల్, రహీం, దస్తగిరి, అబ్బుల్, శహన, సత్తన్న, జగన్నాధం ముఖ్య నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు ఉన్నారు.

## వర్ధన్నపేట గడ్డపై...

**మొదటి పేజీ తరువాయి...**

**రాష్ట్ర ఉద్యమ నేపథ్యం :**

దోపిడికి, వంచనకు గురైన తెలంగాణలో అణగారిన దళిత, బడుగు బలహీన వర్గాల వెనకబాటు తనానికి శాశ్వత పరిష్కారం ప్రత్యేక రాష్ట్రం అని పరంజ్యోతి భావించారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ వద్ద శిష్యరికంలో విద్యార్థి దశ నుంచే సీకేఎం కళాశాలలో తెలంగాణ ఉద్యమ సాధనలో వీరు భాగస్వామ్యం అయ్యారు. తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్యాలపై మక్కువతో, ప్రజాకవి కాళోజీ, దాశరథీ, దేవులపల్లి రచనలతో ప్రభావితమై, ప్రొ.జనార్ధన్ తో సహచర్యం, కొండా లక్ష్మణ్ బాపూజీల సారథ్యంలో రాష్ట్ర సాధన కోసం తనవంతు పాత్రను పోషించారు. పరంజ్యోతి మంచి కవి, ఉపన్యాసకులు, గేయ రచయిత కూడా. తన కలం, గళంతో రెండింటిని సమన్వయ పరిచిన ఉద్యమ ఉక్రోశంతో ఉవ్వెత్తున లేచిన ఉద్యమ కెరటంలా రాష్ట్ర సాధనకై చేపట్టిన ఉద్యమంలో వీరు ముందు వరుసలో నిలిచి, నడిచారు. సామాజిక స్పృహతో సమసమాజ స్థాపన సంకల్పంతో మేధావులను, సామన్యులను సమన్వయం చేస్తూ ఉద్యమంలో నడిపించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలను ఐక్య పరిచి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సకల జనుల సమ్మెలో విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనేలా కృషి చేశారు.

**తెలంగాణ మేధావుల ఫోరంతో ఢిల్లీలో ..**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ మేధావుల ఫోరం ద్వారా ఢిల్లీలో నిర్వహించిన పలు సదస్సులలో పాల్గొని వివిధ రాజకీయ పార్టీల నేతలను, పత్రికలు, మీడియా అధిపతులను తెలంగాణకు అనుకూలంగా మార్చడంలో విశేష కృషి సల్పినారు. ఈ సదస్సులలో వీరు ప్రసంగించిన తీరును, స్పష్టతను సభికులు ఎంతగానో ప్రశంసించేవారు.

**మొదటి నుంచి కాంగ్రెస్ వైపే :**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో డా. జన్ను పరంజ్యోతి కుటుంబం మొదటి నుంచీ కాంగ్రెస్ పార్టీ కుటుంబంగా సుపరిచితులే. 1980లో కేంద్ర మాజీ మంత్రి కమాలుద్దీన్ అహ్మద్ , ఎంపి రామసహాయం సురేందర్ రెడ్డి తో కాంగ్రెస్ పార్టీలో వీరు క్రియాశీల సభ్యులుగా ప్రతి ఎన్నికలలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారు. వీరందించిన సేవలకు గుర్తింపుగా, వీరి నాయకత్వ లక్షణాల వల్ల ఎన్నో పదవులను, నియామకాలను పొందారు. ఆంధ్రప్రదేశ్ టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు, సీకేఎం కాలేజ్ స్టూడెంట్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, వరంగల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, నేషనల్ ఇనిషియేటివ్ ఫర్ క్వాలిటీ స్కూల్స్ కమిటీ కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రధాన సలహాదారుడు, దళిత రత్న విద్యావేత్త, తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరించారు. జన్ను పరంజ్యోతి ప్రస్తుతము నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్స్ అలయెన్స్ ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్నారు.

**విదేశాలలో విద్యారంగంపై అధ్యయనాలు :**

విద్యా విధానంలో నిరంతరం కొత్త ఒరవడిని తెలుసుకొని నూతన ఆవిష్కరణలు చేయడానికి సామాజిక, రాజకీయ సేవారంగాల్లోని వైఫల్యాల వలన నష్టపోతున్న పట్టణ, గ్రామాల్లో సామాన్య ప్రజలను చైతన్యపరచడానికి డా జన్ను పరంజ్యోతి ఎన్నో విదేశాలలో పర్యటనలు చేశారు. నేపాల్, కెన్యా, సింగపూర్, మలేసియా, అమెరికా, మెక్సికో, థాయిలాండ్, శ్రీలంక, రష్యా, అజర్ బైజాన్, ఇంగ్లాండ్ తదితర దేశాలను సందర్శించి, పరిశీలన, అధ్యయనం ద్వారా నేర్చుకున్న జ్ఞానంతో వారి అనుభవాన్ని రంగరించి ఆవిష్కరించిన నూతన విధానాలు విద్యార్థులకు, విద్యా సంస్థలకు, సమాజంలోని సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేశాయి. ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీలు లండన్ లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో, ఆక్స్ఫర్డ్, అమెరికాలోని హర్వర్డ్, ఎంఐటీ యూనివర్సిటీల్లో వీరిచ్చిన ఉపన్యాసాలు అక్కడి న్యూరాలజీ సైంటిస్ట్ లతో వీరు చేసిన చర్చలు విద్యారంగానికి భవిష్యత్తులో తప్పక ఉపయోగపడగలవని పేర్కొన్నాడు.

**ఆచరణలో డా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు పొందిన అవార్డులు :**

డా బాబా సాహెబ్ అంబేద్కర్ రచనలు జీవితాన్ని అధ్యయనం చేసిన డా జన్ను పరంజ్యోతి వారి అడుగు జాడలలో నడుస్తూ అంబేద్కరిజం, జ్యోతిబాపు పూలే, కాన్షిరాం మహాశయుల బాటలో పయనిస్తున్నారు. వీరు అందించిన సేవలను గుర్తించి అనేక అవార్డులను ప్రభుత్వాలు ప్రభుత్వేతర సంస్థలు అందించి సత్కరించారు.

**వాటిలో కొన్ని ముఖ్యమైనవి..**

1997లో ఉత్తమ విద్యాలయం అవార్డు
2000లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు
2007లో హనరరీ డాక్టరేట్, ఎమరెటీస్ స్కాలర్స్ అవార్డు
2014లో ఆచార్యదేవోభవ అవార్డు.
2015లో తెలంగాణ ప్రభుత్వంచే దళిత రత్న అవార్డు.
2015లో 'అంతర్జాతీయ విద్యావేత్త' అవార్డు థాయిలాండ్ లో.

టీవీ చర్చా వేదికల్లో ..

విద్యారంగ సమస్యలపై ప్రముఖ టీవీ చానళ్ళలో జరిగే చర్చా గోష్టిలో విద్యారంగ నిపుణులు ఐఐటీ రామయ్య , విశ్రాంతి ఐఏఎస్ ఆఫీసర్లు జయప్రకాశ్ నారాయణ , జేడి లక్ష్మినారాయణ వంటి ప్రముఖులతో పాటు పలు అంశాలపై, విద్యారంగ సమస్యపై, విధివిదానాలపై, కీలక సూచనలను ప్రతిపాదిస్తూ మన్ననలు పొందారు డా.జన్ను పరంజ్యోతి . 1990 నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభ్యసన విధానాలపై, నైపుణ్యాల పెంపుదలపై, బోధనా పద్ధతులపై, పిల్లల పెంపకంపై వందలాది సదస్సులు నిర్వహించారు.

స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు

నోబెల్ హ్యూమన్ (మానవవనరులు ఆర్గనైజేషన్) సంస్థ అధ్యక్షుడిగా, బేస్ అధ్యక్షుడిగా, శ్యామారి ఫౌండేషన్ చైర్మన్ కొనసాగుతూ పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డా.జన్ను పరంజ్యోతి కరోనా సమయంలో అందించిన 45 రోజుల ఆహార కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

డా బిఆర్ అంబేడ్కర్ ఆలోచన విధానాలను, వారి ఆశయాలను అనుసరిస్తూ ప్రభుత్వ ఫలాలను ప్రతీ ఒక్కరు అనుభవించాలంటే చిన్న రాష్ట్రాలతోనే సాధ్యమని భావించారు. సోనియాగాంధీ తోనే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైన సత్యాన్ని సామాజిక న్యాయంగా మార్చి తెలంగాణ ప్రజలకు అందించే శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కాగా వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డా జన్ను పరంజ్యోతి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో అందరి మద్దతు కోరుతున్నారు. నిజాయితీ, నిబద్ధత గల డా జన్ను పరంజ్యోతిని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అహ్వానిద్దాం.. ఆదరిద్దాం.. గెలుపు బావుట ఎగురవేద్దాం.. సోనియమ్మకు, రాహుల్ గాంధీ కి, రేవంత్ రెడ్డి కి జన్ను పరంజ్యోతి విజయాన్ని ఒక అపురూప బహుమతిగా వర్ధన్నపేట ప్రజల పక్షాన సమర్పిద్దాం అని అన్నారు. వర్ధన్నపేట గడ్డపై పరంజ్యోతి విజయం తథ్యమని, కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు, జన్ను పరంజ్యోతి అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## న్యాయమూర్తి భవానికి డాక్టరేట్

**-ఉన్నత విద్యాశిఖరాన్ని అందుకున్న బొమ్మతి భవాని**

**-జ్ఞాన సంపన్నురాలు భవానికి గౌరవమైన పురస్కారం**

**-డాక్టరేట్ ప్రధానోత్సవంలో పలువురి ముఖ్యుల ప్రశంసలు పొందిన న్యాయమూర్తిభవాని**



**హనుమకొండ మనం ప్రతినిధి:-** కలల సాకారంలో ఉన్నత శిఖరాలను యేలాచేరుకోవాలో సివిల్ జడ్జ్ బొమ్మతి భవాని ఆదర్శంగా నిలిచింది అనడంలో యేలాంటి సందేహంలేదు. తనతండ్రి జన్ని ట్రస్ట్ పేరున అత్యున్నతమైన సేవలంది స్తూనే మహిళా సివిల్ న్యాయమూర్తిగా కొనసా గుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యనభ్యసించి డాక్టర్ పొందుకున్నారు. ద ప్రాస్పెక్టర్స్ అండ్ చాలెంజస్ ఆఫ్ సెక్యూరిటీ అండ్ లేబర్ వెల్ఫేర్ ఇన్ ఇండియా విత్ రెస్పెక్ట్ టు కాన్స్టిట్యూషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం లావిభాగము నిర్వహించిన వైవాలో ప్రతిభ కనపరచి తీతీస్(పరిశోధన పత్రాలు) సమర్పించినందున గౌరవ డాక్టరేట్ ప్రధానోత్సవం చేయబడింది. ఇట్టి అంశాన్ని సివిల్ న్యాయమూర్తి బొమ్మతి భవాని లావిభాగ ఆచార్య గాలి. వినోద్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధన కొనసాగించినారు. బొమ్మతి భవాని గతంలో కూకట్పల్లి సివిల్ జడ్జిగా విధులు నిర్వహించారు. డాక్టరేట్ పొందిన న్యాయమూర్తి భవానిని పలువురు ఆచార్యులు,అధ్యాపకులు, మేధావులు, పరిశోధక విద్యార్థులు, పలువురు అభినందించారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**నర్మెట్ట, సెప్టెంబర్ 3, మన న్యూస్ :** మండలంలోని మల్కపేటలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు యూత్ అధ్యక్షుడిగా లకావత్ రామన్ ఉపాధ్యక్షుడిగా కిరణ్ ప్రధాన కార్యదర్శిగా భానోత్ తిరుపతి కోశాధికారి లకావత రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట మల్కాపేట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్ లకావత్ లాలు నాయక్, ఉపసర్పంచ్ బాల్ సింగ్, మండల నాయకులు తేజావత్ మోహన్, బానోతు రమేష్, మాజీ సర్పంచ్ ఆరూరి అంజయ్య, బానోత్ సిద్దులు, తేజావత్ రాజ్, బానోత్ సురేందర్, దేవలపల్లి నవీన్, నందకిషోర్, దేవా నాయక్, బిచ్చ వెంకటేష్, భగవాన్, నాగేష్, రాజేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శ



**నర్మెట్ట, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** మచ్చుపహాడ్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు నూనె వెంకటయ్య (70) అనారోగ్యంతో ఆది వారం మృతిచెందాడు కాగా జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి కొమరవెల్లి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, హనుమంతపూర్ మాజీ సర్పంచ్ నాగంపల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బుర్ర రాజు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి అంజయ్య, నర్మెట్ట యూత్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్ తదితరులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

# సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన







**పర్వతగిరి, సెప్టంబర్ 3, మనం న్యూస్ :** మండలంలోని వడ్లకొండ గ్రామంలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన స్థానిక సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## గవర్నర్‌ను కలిసిన సుజాత పాఠశాల యజమాన్యం విద్యార్థులు



**హసన్‌పర్తి, ఆగస్టు 3, మనం న్యూస్ :** హైదరాబాదులోని గాంధీ భవన్ లో గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ ను శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణతో ఆమెను కలిశారు . ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గవర్నర్కు సంకల్ప కంకణం కట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ గవర్నర్ను హసన్పర్తికి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్కు ప్రిన్సిపల్ శాంతంగా పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన హరిత మిత్ర ,పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా చేస్తున్న పర్యావరణహిత కార్యక్రమాలకు పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో తెలిపారు . ఈ సందర్భంగా శాంతారాం కర్ణ మాట్లాడుతూ తమ పాఠశాల, పర్యావరణ మిత్రఆధ్వర్యంలో 22 సంవత్సరాల నుండి వివిధ గ్రామాలలో దేవాలయా విద్యార్థుల ఇండ్లలో సుమారు 24 వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచిత పంపిణీ కాలుష్య నివారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను చేపట్టినందుకు నా ని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా పర్యావరణ మిత్ర అవార్డు అందుకున్నట్లు తెలిపారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**ఆత్మకూర్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** బీఆర్ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతోంది. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు వచ్చి గులాబీ కండువాలు కప్పుకుంటున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామానికి చెందిన బిజెపి గ్రామ అధ్యక్షులు నాంపల్లి రమేష్ తో సహా పలువురు యువ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు కొత్తపల్లి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో నాంపల్లి రమేష్ తో పాటు విష్ణు వర్ధన్, మహేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తోట కిరణ్, గంగుల అనిల్, వంశీ యాదవ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన రమేష్



**బాలసముద్రం, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** బాలసముద్రం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం రేవతి వినయ భాస్కర్ పెళ్లిరోజు సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల చాగంటి రమేష్ పూల మొక్కనందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓటరుగా నమోదు చేసుకోండి

**-తహసీల్దారు మున్న నూరి వెంకన్న**




**నర్మెట్ట, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసిల్దారు మున్ననూరు వెంకన్న తెలిపారు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం పరిశీలించిన ఆయన బిఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. ఓటర్ జాబితాలో సవరణలకు కొత్త ఓటరుగా నమోదుకు ఈ నెల 19 వరకు అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన ఆర్ఐ సాయిబాబా బిఎల్ఓ లు చిర్రా వెంకట్ రెడ్డి, శ్వేత, శ్యామల, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## సెలవులు తక్షణమే రద్దు చేయాలి

**నర్మెట్ట, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలలకు ప్రకటించిన సెలవును తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. మండలంలోని మల్కాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజల కోసం పని చేయాల్సిన అధికారులు సీఎం కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందన్న నేపంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు సెలవు ప్రకటించడం అధికారులు పునరాలోచించి అవసరమైతే వల్మిడి కి చుట్టుపక్కల గ్రామాల పాఠశాలలకు మాత్రమే సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ఓ జిల్లా నాయకులు రాంసింగ్ అనిల్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు యాకన్నా హుస్సేన్ పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** వరంగల్ 32 వ డివిజన్ బిరన్నకుంటకు చెందిన బీజేపీ కాంగ్రెస్ యూత్ నాయకులు సుమారు 40 మంది నిన్న అర్ధరాత్రి బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఎండి దస్తగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ ఎమ్మెల్యే నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారందరికీ కాపాడుకుంటానని అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో అభివృద్ధిలో తూర్పు నియోజకవర్గాన్ని ముందు ఉంచామని మరో మారు తనని గెలిపించి తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ రవి, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, మైనారిటీ అధ్యక్షులు దస్తగిరి, ఉపాధ్యక్షులు రామగిరి శోభన్ బాబు, మటేటి శ్యామ్, ఎండి అక్రమ్, బత్తిని సతీష్, సుమేర్, యూసుబ్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# 5న ఆరూరి గట్టు మల్లు పౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



**హాసన్‌పర్తి, ఆగస్టు 3, మనం న్యూస్ :** మనబడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈనెల ఐదున వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా గురుపూజోత్సవం భాగంగాఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు మనబడి మన బాధ్యత కన్వీనర్ దోమ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట శాసనసభ్యులు రమేష్ ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరిగే గురుపూజోత్సవం కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్, మల్లారెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, 55వ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, సీతంపేట సర్పంచ్ జనగాం శరత్ కుమార్, సీతంపేట మాజీ సర్పంచ్ భర్త మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చిర్ర తిరుపతి గౌడ్, హసన్పర్తి పిఏసిఎస్ డైరెక్టర్ మేక భగవాన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుభాష్ గౌడ్, నాయకులు మదన్ గౌడ్, కథలు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరంగా సిఎంఆర్ఎఫ్

**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 33 వ డివిజన్ కు చెందిన టి శైలజ అనారోగ్యంతో ప్రవేట్ హాస్పిటల్ చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎమ్మెల్యే నన్నపునేని వారికి సీఎం సహాయనిది ద్వారా లక్ష రూపాయల చెక్కును నేడు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు భారం కావద్దని ప్రభుత్వం నుండి లెటర్ ఆఫ్ క్రెడిట్, వైద్యం చేయించుకున్న వారికి సీఎం సహాయనిది ద్వారా సహాయం చేయడం జరుగుతుందన్నారు. పేదలకు వైద్యంలో ఎలాంటి ఇబ్బంది కలగకూడదు అని 1250 కోట్లతో 24 అంతస్థులతో సకల సదుపాయాలతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని అతి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో నియోజకవర్గాన్ని బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అత్యవసర సమయాల్లో వైద్యం కోసం ప్రజలు లెటర్ ఆఫ్ క్రెడిట్, సీఎం సహాయనిదిని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## మడెలయ్య దేవాలయ అభివృద్ధికి 50 వేల ఆర్థికసాయం చేసిన నన్నపునేని



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12 వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత తో కలిసి దేశాయిపేట శాతవాహన రజక సొసైటీ ఆధ్వర్యంలో తమ ఆరాధ్య దైవమైన మడెలయ్య దేవాలయ అభివృద్ధికి శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని కలిసారు. ఎమ్మెల్యే తన వ్యక్తిగతంగా మడెలయ్య దేవాలయ అభివృద్ధికి 50 వేల ఆర్థికసాయం అందించి రజకులు అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని దేశాయిపేట అభివృద్ధి లో ముందు ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు సోల రాజు, సొసైటీ అధ్యక్షులు చంద్రమోగిలి, వేణు హాజరయ్యారు.

## బోనమెత్తిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** వరంగల్ 18 వ డివిజన్ లెనిన్ నగర్ లో పోచమ్మ బోనాల సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై బోనమెత్తి అందరితో కలిసి నడిచి దేవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, దేవాలయ కమిటీ, ముఖ్య నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# పిజెటిఎస్ఏయులో 9వ వ్యవస్థాపక దినోత్సవం

**రాజేంద్రనగర్ సెప్టెంబర్3 (మనం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 9 వ వ్యవస్థాపక దినోత్సవం ఆదివారం రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాయలయం ఆడిటోరియం లో ఘనంగా జరిగింది.నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ కృష్ణదేవ రావు ప్రొఫెసర్ జయశంకర్ స్మారకోపన్యాసం ఇచ్చారు.సుస్థిరాభివృద్ధి-వ్యవసాయం అన్న అంశం పై ఆయన ప్రసంగించారు.జయశంకర్ సార్ వంటి విద్యా వేత్త పేరుని ఈ విశ్వవిద్యాలయానికి పెట్టడం అందరికీ గర్వకారణం అని అన్నారు.ఈ మధ్యనే తమ విశ్వవిద్యాలయం రైతుల కోసం అగ్రి-లీగల్ ఎయిడ్ క్లినిక్స్ పేరిట కొత్త కార్యక్రమం ప్రారంభించిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ని దృష్టిలో పెట్టుకొని సుమారు 50 ఏళ్ళ క్రితమే సుస్థిరాభివృద్ధి భావన పై చర్చ మొదలైందని దేవరావు పేర్కొన్నారు. ప్రస్తుతం దీని ప్రాధ్యాన్యత మరింత పెరిగిందని అన్నారు.మానవాభివృద్ధి ,పర్యావరణ పరిరక్షణ లని విడదీయలేమన్నారు.సహజ వనరులని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడమ నేది మన ముందున్న సవాలు అని ఆయన అభిప్రాయపడ్డారు. సుస్థిరా భివృద్ధి లో వ్యవసాయ రంగానిది ప్రధాన భూమిక అని దేవరావు పేర్కొన్నారు.గత కొన్నేళ్ళుగా నూతన ఆవిష్కరణలు,హరిత విప్లవం తోడ్పాటు తో దేశం ఆహార స్వయం సమృద్ధి సాధించిందన్నారు.అదే సమయం లో భూసార క్షీణత,భూ గర్భ జలాలు తగ్గిపోవటం,జీవ వైవిధ్య క్షీణత,జల కాలుష్యం వంటి దుష్ప్రభావాల ఫలితాన్ని ఇప్పుడు అనుభవిస్తున్నామన్నారు. సుస్థిర వ్యవసాయం అనేది ప్రస్తుతం చాల ముఖ్య అవసరం అని ఆయన వివరించారు.ఆహార,పౌష్టికాహార భద్రత తీర్చడానికి ప్రత్యేక వ్యూహాలు అవసరమన్నారు.భూసారాన్ని పరిరక్షిస్తూ, సమర్ధ నీటి యాజమాన్య పద్ధతులు అవలంబిస్తూనే,సరి అయిన నిల్వ పద్ధతులు అనుసరిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచవలసిన అవసర ముందని వివరించారు. సేంద్రీయ వ్యవసాయ విధానాలపై నా దృష్టి పెట్టాలన్నారు.ఈ అంశాల పై రైతుల్లో అవగాహన పెంపొందించ ^టానికి అందరూ కృషి చేయాలన్నారు.సుస్థిర వ్యవసాయం ద్వారా సుస్థిరాభివృద్ధి సాధించటానికి వ్యవసాయ విద్యా ర్థులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు,్రైతులు సమష్టి గా పని చేయాలని కృష్ణ దేవరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భం గా ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ,ఐకార్ మాజీ డిప్యూటీ డైరక్టర్ జనరల్ డాక్టర్ ఈ ఏ సిద్ధిఖీ కి పీ జే టీ ఎస్ ఏ యూ జీవిత కాల పురస్కారం అందచేసారు. అదే విధం గా అత్యుత్తమ పనితీరు కనపర్చిన బోధన,పరిశోధన,బోధనేతర సిబ్బంది, ఉత్తమ రైతులకి పురస్కారాలు అందచే సారు.

## ఓటర్ నమోదును
# పరిశీలించిన డిసి.రవికుమార్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్3(మనం న్యూస్):** రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం ఆకస్మికంగా పరిశీలించిన డి.సి రవికుమార్. ఈ సందర్భంగా మైలార్దేవ్పల్లి డివిజన్ లోని 363,364,365,366,367, 170,171, 172,173,174,175ల లో ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో అధికారులు పాల్గొన్నారు.

# నార్సింగిలో అంబేద్కర్ భవన నిర్మాణం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్3(మనం న్యూస్) :** నార్సింగి మున్సిపల్ పరిది లోని మంచిరేవుల 10వ వార్డు లో రూ.44 లక్షల తో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ఆదివారం ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ శాసనసభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ హాజరై ప్రారంభించారు.అలాగే రూ.2 కోట్ల తో నిర్మిచనున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్క్ భూమి పూజ ప్రారంభించిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి,వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మండల భారాస అధ్యక్షుడు ఆర్. నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ డి. వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ ఎం. ప్రవీణ్ యాదవ్, కౌన్సిలర్లు మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, లంకల పద్మ వీరారెడ్డి, సీనియర్ నాయకులు సి.ఎచ్ సాయి కుమార్, జి.డి క్రాంతి కుమార్, శ్రీనివాస్,విష్ణువర్ధన్ రెడ్డి, పొన్న రమేష్, పాల్గొన్నారు.

# కంట్రీ డిలైట్ కంపెనీ దౌర్జన్యం

- రోడ్డు పైనుండి ఫొటోస్,వీడియోలు తీస్తున్న జర్నలిస్టుపై దాడి
- కల్తీ పాలు కానప్పుడు భయం ఎందుకు

**పటాన్ చెరు, సెప్టెంబర్ 3 (మనం న్యూస్) :** పటాన్ చెరు మండలం చిన్న కంచర్ల గ్రామ శివారులో ఉన్న కంట్రీ డిలైట్ కంపెనీలో కల్తీ పాలు,కల్తీ నెయ్యి,తయారు చేస్తున్నారన్న విషయం కొన్ని పత్రికల్లో రావడంతో విషయం తెలుసుకున్న ప్రముఖ పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్ట్ అక్కడికి వెళ్లి వివరాలను తెలుసుకోవడానికి వెళ్లగా, కంపెనీ బయట రోడ్డు పైనుండి వీడియో,ఫోటోలు తీస్తుండగా, కంపెనీ హెచ్ ఆర్ మరియు కంపెనీలో పని చేసే సిబ్బందితో సహా జర్నలిస్టు పై దాడి చేయడం జరిగింది. కంపెనీ యాజమాన్యం,జర్నలిస్ట్ పై తను తీసిన ఫోటోలు వీడియోలు,డిలీట్ చేయించి, రెండు గంటల పాటు,కంపెనీలో బంధించడం జరిగింది. జర్నలిస్టును ఇంకోసారి మరల వచ్చినట్టయితే ఇబ్బంది పెడుతామాని బెదిరించారు.ఈ కంపెనీ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కల్తీ పాలు కానప్పుడు నీకు భయం ఎందుకని కంపెనీపై జర్నలిస్టు మండిపడ్డారు.తక్షణమే కంట్రీ డిలైట్ కంపెనీ యజమాన్యం జర్నలిస్ట్ కు క్షమాపణలు చెప్పాలని లేనియెడల జర్నలిస్టు సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## మున్సిపల్ చైర్మన్ సుష్మారెడ్డి



**శంషాబాద్, సెప్టెంబరు 3(మనం న్యూస్) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో డ్రైనేజీ కాలువలో నీరు నిలవడంతో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా 18వ వార్డులో డ్రైనేజీ కాలువలలో ఆయిల్ బాల్స్ ను వేసిన మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ రెడ్డి.

## ఓయాసిస్ అర్బన్ ఏజ్ హోంలో పండ్లు పంపిణీ



**వరంగల్, మనం న్యూస్ :** ఓయాసిస్ అర్బన్ ఏజ్ హోంలో కాంగ్రెస్ నాయకుడు మండల సమ్మయ్య పండ్లు పంపిణీ చేశారు.

## ఆర్థిక సమస్యలతో యువకుడు మృతి



**టేకుమట్ల, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామంలో కలకోటపల్లికి చెందిన కొలాని అశోక్ తండ్రి సమ్మయ్య వయసు 35 సంవత్సరాలు కలిగిన వ్యక్తి సెప్టెంబర్ 2 తారీకు ఆర్థిక సమస్యలతో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకోగా గమనించిన మృతుని భార్య ఉమా మరియు కుటుంబ సభ్యులు చిట్యాల ప్రభుత్వ దావకానకు తీసుకెళ్లగా డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దావకానకు పంపించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 12 గంటల 20 నిమిషాలకు డాక్టర్లు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు ధ్రుకరించినారు అనంతరం పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు మృతుడి భార్య ఉమా ఫిర్యాదు మేరకు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ దర్యాప్తు చేపట్టారు మృతుడికి కుమారుడు సందీప్ 11 సంవత్సరాలు కూతురు సాయిశ్రీ ఎనిమిది సంవత్సరాలు కలిగిన పిల్లలున్నారు కుటుంబ సభ్యుల దుఃఖాన్ని చూసి గ్రామస్తులు కంటతడి పెట్టినారు నేడు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అంత్యక్రియలు జరిపించినారు

## వివాహ వేడుకకు
## హాజరైన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 3, మనం న్యూస్ :** వరంగల్ హంటర్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన పోతన కృష్ణ కుమార్తె వర్శిని వివాహ వేడుకకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై నూతన వధువువరులను ఆశీర్వదించినారు. ఎమ్మెల్యే వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.